JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I గురువారం 26-03-2026
Medchal - Malkajgiri I Thursday 26-03-2026
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 298
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 298 I Pages : 8 I ₹: 5






## పదవులకు మమతా బెనర్జీ రాజీనామా

**జయభేరి, కలకత్తా :**
పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒకేసారి 23 లాభదాయక పదవులకు రాజీనామా చేశారు. రానున్న 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి న్యాయపరమైన చిక్కులు రాకూడదనే ఉద్దేశంతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ పదవులతో పాటు పలు ప్రభుత్వ కమిటీల బాధ్యతల నుంచి ఆమె తప్పుకున్నారు. ముందుజాగ్రత్తగా దీదీ ఈ వ్యూహాత్మక అడుగు వేశారు.



## ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు

- పార్టీ ఫిరాయింపులు మంచిది కాదని చెప్పినా వినిపించుకోలేదని
- జగిత్యాలలో ఎమ్మెల్యేను పార్టీలోకి తీసుకోవద్దని చెప్పినా వినలేదు
- రేవంత్ రెడ్డిని ఎదిరించి పోరాటం చేస్తా : జీవన్ రెడ్డి
- పార్టీ కార్యకర్తల సమక్షంలో తన రాజీనామా లేఖను విడుదల

**జయభేరి, హైదరాబాద్, మార్చ్ 25 :**
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. పార్టీ కార్యకర్తల సమక్షంలో తన రాజీనామా లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా తన అనుచరులు, మద్దతు దారులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులు మంచిది కాదని చెప్పినా వినిపించుకోలేదని.. జగిత్యాలలో ఎమ్మెల్యేను పార్టీలోకి తీసుకోవద్దని చెప్పినా వినలేదని వాపోయారు.సికింద్రాబాద్ ఇంటలెక్చువల్ కానిస్టుయెన్సీయా..? దానం నాగేందర్‌ను అభ్యర్థిగా పెట్టదలచుకుంటే ఆయనను అసెంబ్లీకి రాజీనామా చేయించి పెడితే అయిపోతుండె కదా. ఒక ఎమ్మెల్యే ఒక రాజకీయ పార్టీ గుర్తుతో పోటీ చేసి రాజీనామా చేయకుండా అదే గుర్తింపుతో కొనసాగుతూ కాంగ్రెస్ గుర్తుపై ఎంపీగా పోటీ చేయడమనేది దేనికి సంకేతమని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ సికింద్రాబాద్ సీటును కోల్పోయింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సీఎం సొంత పార్లమెంట్ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. చేవెళ్ల ఎంపీ స్థానానికి తొలుత సునీతా మహేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించి.. తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుండి రంజిత్ రెడ్డిని తెచ్చి అతనికి ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం మహబూబ్ నగర్

...మిగతాది 2 లో

## దమ్ముంటే నాపై పోటీ చేసి గెలువు


### తలకిందులుగా తపస్సు చేసినా మళ్లీ సీఎం కాలేవు రేవంత్..



> “ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. “ఎంత ప్రయత్నాలు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరు” అని వ్యాఖ్యానిస్తూ, సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటే ఆయన స్వయంగా రావాలని సవాల్ విసిరారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి.

**జయభేరి, హైదరాబాద్ :**
బీఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టీ. హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, సీఎం రేవంత్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, వచ్చే ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీష్‌రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. “ఎంత ప్రయత్నాలు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరు” అని వ్యాఖ్యానిస్తూ, సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటే ఆయన స్వయంగా రావాలని సవాల్ విసిరారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సభను సక్రమంగా నడపడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమైన ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అన్ని అంశాలపై సమగ్రంగా చర్చ జరగాలంటే అసెంబ్లీ సమావేశాలను కనీసం మరో వారం రోజుల పాటు పొడిగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.
ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదని ఆరోపిస్తూ, నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపినట్లు హరీష్ రావు వివరించారు. ఆ గ్యారంటీలు


...మిగతాది 2 లో



## ఎన్నికల బరిలో వుండం

- కమల్ హాసన్

**జయభేరి, చెన్నై :**
నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత కమల్ హాసన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు. అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమికి బేషరతుగా మద్దతు ఇస్తామని ప్రకటించారు. చెన్నైలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్తో నిన్న భేటీ అయిన అనంతరం కమల్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. సీట్ల పంపకాల చర్చల్లో డీఎంకే ప్రతిపాదించిన సీట్ల సంఖ్య తమకు ఆమోదయోగ్యం కాదని కమల్ తెలిపారు. ద్రావిడ మోడల్ 2.0 ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించడమే మా లక్ష్యం అని కమల్ హాసన్ అన్నారు. మరోవైపు, కమల్ నిర్ణయాన్ని సీఎం స్టాలిన్ స్వాగతించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కమల్ గొప్ప మనసుతో ఈ నిర్ణయం తీసుకున్నారని, చరిత్ర దీన్ని ప్రశంసిస్తుందని అన్నారు.




## రామతీర్థంలో నాటి వేదన బాధ.. నేడు అభివృద్ధి జాడతో తీరింది

- నవమికి ముందే రాములోరికి గిరి ప్రదక్షిణ సుమమాల
- రూ.3.40 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం
- ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రోడ్డు వసతి కల్పించాం
- శ్రీకాళ హస్తి గిరి ప్రదక్షిణ మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాం
- కోటప్పకొండ గిరిప్రదక్షిణ మార్గంలో రోడ్డు మంజూరు చేశాం
- ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం గిరిప్రదక్షిణ మార్గాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



## పవన్ కళ్యాణ్‌కు హైకోర్టులో భారీ ఊరట

**జయభేరి, అమరావతి :**
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినిమాల్లో నటించడాన్ని నిలువరించాలంటూ దాఖలైన పిటిషన్ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ దాఖలు చేసిన ఈ పిటిషన్పై విచారణ చేపట్టిన జస్టిస్ వెంకట జ్యోతిర్మయి.. మంత్రులు సినిమాల్లో నటించకూడదనే నిషేధం ఏదీ లేదని స్పష్టం చేశారు. ఈ తీర్పుతో పవన్ కళ్యాణ్ తన సినీ ప్రయాణాన్ని కొనసాగించేందుకు న్యాయపరమైన అడ్డంకులు తొలగినట్లే.

## విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

- ఉప ముఖ్యమంత్రి భట్టి



**జయభేరి, హైదరాబాద్ :**
విద్యే నిజమైన సాధికారతకు మార్గమని మహాత్మా జ్యోతిరావు పూలే గారు చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

...మిగతాది 2 లో




## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- రాష్ట్రంలో సరిపడా ఇంధన నిలువలు
- ఏ ఒక్కరూ గందరగోళంలో పడకండి
- వదంతులతో ఆందోళన చెందకండి
- రాష్ట ప్రజలకు మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధ

...మిగతాది 2 లో

## ఇరాన్ వార్ ఎఫెక్ట్..

### త్వరలో 10- 12 శాతం బీర్ల ధరలు పెరిగే ఛాన్స్

**జయభేరి, న్యూ డిల్లీ, మార్చ్ 25 :**
ఇరాన్ఇజ్రాయెల్అమెరికా యుద్ధంతో ఇప్పటికే ఇండియాలో చమురు సంక్షోభం మొదలైంది. త్వరలో ఎరువుల కొరత వేధించే అవకాశం ఉంది. మరోవైపు ఔషధాల ధరలు కూడా పెరగొచ్చు. ఈ నేపథ్యంలో ఇండియన్స్‌కు మరో షాక్ తగిలే అవకాశం ఉంది. ఇండియాలో త్వరలో బీర్ల ధరలు పెరిగే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా విదేశీ బ్రాండ్లు తమ బీర్ల ధరల్ని పెంచే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ యుద్ధం కారణంగా రవాణా స్తంభించిపోవడమే దీనికి ప్రధాన కారణం. బీర్ల తయారీలో వాడే గ్లాస్ బాటిల్స్, అల్యూమినియం క్యాన్ల తయారీకి అవసరమైన ముడిసరుకు విదేశాల నుంచే వస్తుంది. ప్రస్తుతం యుద్ధం కారణంగా రవాణా నిలిచిపోయి, వీటి దిగుమతులు ఆగిపోయాయి. దీంతో బీర్ల తయారీ కంపెనీలపై అదనపు భారం పడుతోంది. మరోవైపు చమురు ధరలు పెరగడం కూడా బీర్ల తయారీపై ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో నాలుగోవంతు నేచురల్ గ్యాస్‌ను ఇండియా విదేశాల



నుంచే దిగుమతి చేసుకుంటుంది. అది కూడా ఎక్కువగా పశ్చిమాసియా నుంచే వస్తుంది. అందులోనూ ఖతార్ నుంచే 40 శాతం చమురు దిగుమతి అవుతుంటుంది. కానీ, ఇప్పుడు గ్యాస్ సరఫరా లేక చమురు ధరలు పెరగడం, బాటిల్స్

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు

చేవెళ్ల, సికింద్రాబాద్ సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్నారు.

**ఎదిరించి పోరాడితే పోయేదేముంది..**

రేవంత్ రెడ్డిని కూడా ఎదిరించి పోరాటం చేస్తానంటున్న. నీతో అణగదొక్కబడే దానికంటే ఎదిరించి పోరాడితే పోయేదేముంది. మనకు పోయేదేముంది. పోరాడదామా.. వద్దా..? మరిక్కడే అణగదొక్కబడదామా.. ఎంతకాలం ఈ అవమానాలు.. ఎంత కాలం ఈ మానసిక క్షోభ.. అంటే కాంగ్రెస్ పార్టీలో ఇంకెవడు ఎదగొద్దు. నీ చెప్పు చేతల్లో ఉండేటోడు. నీ దయాదాక్షిణ్యాలకు లొంగేటోడు. నీ అడుగులకు మడుగులొత్తేటోడు.. వాడు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలే. నిన్ను ఎదురించేటోడు రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచేటోడిని నువ్వు అణగదొక్కుతున్నవంటున్నా నేను. ఈ రెండున్నర సంవత్సరాలు నేను పదవి అడగలేదు. ప్రభుత్వ సలహాదారు అడగలే.. కార్పోరేట్ చైర్మన్ అడగలే.

**నాకు అర్హత లేకనా..?**

వేం నరేందర్ రెడ్డి ఎవడు..ఆయన పార్టీకి చేసిన సేవ ఏంది..? అని ప్రశ్నించారు. నాకు అర్హత లేకనా..? పోచారం శ్రీనివాస రెడ్డి బతుకచ్చినోడు వాడికేమో ప్రభుత్వ సలహాదారు ఇచ్చినవ్.. వాడు ఎవడయా..? ఈ 20 మాసాల్లో పోచారం ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలేంటో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో ఏం సలహాలు ఇచ్చావ్ నువ్వు.. పోచారంను అడిగారు. నీ అడుగులకు మడుగులు ఎవడైతే ఒత్తుతడో వాడికి పదవులు అని అన్నారు. ముఖ్యమంత్రి ఈ పార్టీ నాది.. నాకెవడైనా ఎవడైనా అడ్డమొస్తే తొక్కుతా అని అంటున్నడు.. ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. అని సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. ఇవాళ చెప్తున్న నేను నీ తొక్కుడు కాదు.. జగిత్యాల నియోజకవర్గం నినదించిన నాడు.. అడ్డుపడ్డ నాడు ఏ శక్తి కూడా మమ్మల్ని ఆపరేదని హెచ్చరించారు.

## దమ్ముంటే నాపై పోటీ చేసి గెలువు

నిజంగా అమలు చేసి ఉంటే తమ పార్టీ ప్రశంసించేదని కూడా అన్నారు. బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందని, అందుకే నిరసనగా బడ్జెట్ పత్రాలను చించామని తెలిపారు.

ఉద్యోగాల విషయంలో కూడా ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని హరీష్ రావు విమర్శించారు. అసెంబ్లీలో ప్రభుత్వం ఇచ్చిన సమాధానాల ప్రకారం కేవలం కొన్ని వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు జారీ చేసినట్లు పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ నియామకాలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. సామాజిక వర్గాల అభివృద్ధి నిధుల వినియోగంపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కేటాయించిన నిధుల్లో చాలా తక్కువ శాతం మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. వివిధ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు సరైన విధంగా వినియోగించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

హరీష్ రావు తెలిపిన ప్రకారం ఏ వర్గానికి ఎన్ని నిధులు కేటాయించారు అంటే? కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రజక ఫెడరేషన్ కు 386 కోట్లు పెట్టీ , 1 కోటి మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణలకు 280 కోట్లు పెట్టీ, 30 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు.

మున్నూరు కాపులకు 100 కోట్లు కేటాయించి , ఒక్క రూపాయి ఖర్చు చెయ్యలేదు. కృష్ణ బలిజ ( పూసల ) 100 కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి ఖర్చు చెయ్యలేదు. ఆర్యవైశ్యలకు 25 కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి ఖర్చు చెయ్యలేదు . BC కార్పొరేషన్ కు 1, 370 కోట్లు పెట్టీ, 6 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ST కార్పొరేషన్ కు 2,730 కోట్లు పెట్టీ, 52 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. SC కార్పొరేషన్ కు 5,403 కోట్లు పెట్టీ 74 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. డిలిమిటేషన్ అంశంపై మాట్లాడుతూ, నియోజకవర్గాల సంఖ్య పెరగడం, మహిళా రిజర్వేషన్లు అమలు చేయడం వంటి నిర్ణయాలను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం పంపిన పార్టీ కూడా బీఆర్ఎస్‌నే అని గుర్తుచేశారు. మొత్తంగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లోనే ఉందని, చేతల్లో ఫలితాలు కనిపించడం లేదని హరీష్ రావు విమర్శించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన ఈ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓటమి చవిచూస్తుందని, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఇరాన్ వార్ ఎఫెక్ట్..

సరఫరా నిలిచిపోవడంతో బీర్ల తయారీ కంపెనీలపై అదనపు భారం పడుతోంది. ఈ కారణంగా గ్లాస్ బాటిల్ ధరలు 20 శాతం పెరిగాయి. అలాగే, బీర్లను ఉంచే పేపర్ కార్టన్ రేట్లు కూడా రెట్టింపైనట్లు తయారీ కంపెనీలు చెబుతున్నాయి. లేబుల్స్, టేప్స్ వంటి ధరలు కూడా పెరిగాయి. పరిశ్రమలకు గ్యాస్ సరఫరా లేకపోవడంతో వీటన్నింటి తయారీ సంస్థలు తమ తయారీని తగ్గించాయి. ఫలితంగానే రేట్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీర్ల ధరలు పెంచాలని ప్రయత్నిస్తున్నట్లు తయారీదారులు పేర్కొంటున్నారు. వేసవి కాలం కావడం, డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో తమపై భారం తగ్గాలంటే 12 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెంచాలని ప్రభుత్వాల్ని కోరుతున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వాలు అంగీకరిస్తే త్వరలోనే బీర్ల ధరలు పెరిగే అవకాశం ఉంది.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత ఉత్పన్నమయ్యే ప్రసక్తేలేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రధానంగా హైదరాబాద్ లో డీజిల్,పెట్రోల్ బంక్ ల వద్ద పెద్ద ఎత్తున ఉన్న క్యూలను చూసి పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇంధన వనరులతో పాటు ఎల్.పి.జి కొరత అంటూ వస్తున్న వదంతులతో ప్రజాలేవరు గందరగోళంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలసి ఆయన మీడియాతో ముచ్చటించారు.

రానున్న మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జరుగుతున్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఇంధన సరఫరాలను గణనీయంగా పెంచాయని ఆయన పేర్కొన్నారు.

డిమాండ్ నీ మించి సరఫరా కొనసాగుతోందని, ఈ రోజు 17,246 కిలో లీటర్ల డిమాండ్ ఉండగా 17,898 కిలోలీటర్ల సరఫరా జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు.అంటే 652 కిలో లీటర్ల అదనపు నిల్వ మిగిలిందన్నారు. దీనికి తోడు అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధనం నిల్వ ఉంచడంతో పాటు 1200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు.

## మార్పులకు శ్రీకారం

సామాజిక సమానత్వం దిశగా అడుగులు వేస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఓసీ విద్యార్థులు అందరూ ఒకే చోట అత్యాధునిక వసతులతో విద్యనభ్యసించేలా 105 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్' (YIIR) పాఠశాలల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రీప్రైమరీ విభాగాలను విస్తరిస్తున్నాం. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కేజీబీవీలను 'యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఎక్సలెన్స్'గా తీర్చిదిద్దుతున్నాం. ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ వసతులతో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'గా మార్చి, పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# వదంతులు కాదు.. వాస్తవాలను నమ్మండి

"ఎల్పిజి గ్యాస్ బదులుగా పిఎన్జి గ్యాస్ వాడితే రాష్ట్ర ప్రభుత్వాల నజరానా...
కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదేశాలు కూడా జారీ చేసింది..

జయభేరి, హైదరాబాద్ :



కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

పెట్రోల్ డీజిల్ గ్యాస్ వాడకంతో పాటు విద్యుత్ ఆదా చేసే విధంగా సోలార్ ఎనర్జీ ని వాడితే చాలా మంచిదని అభిప్రాయం వినిపిస్తోంది. కొన్ని రోజులుగా పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత ఏర్పడుతుందని వదంతులు బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది కేటుగాళ్లు ఇదే అదునుగా భావించి లాక్ డౌన్ పెడతారని ప్రధానమంత్రి సభలో చెప్పారు అంటూ అనేక సోషల్ మీడియా వార్తలు ఎక్కువగా రావడం ద్వారా ప్రజలు భయాందోళనకు గురై పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఇక మరి కొంతమంది అయితే పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతాయని ఇలాంటి మాటలు సోషల్ మీడియాలో విన్నామని ఆ నోట ఈ నోట తెలుసుకుని పూర్తిగా ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.

వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ లకి ఏం కొరత లేదని చెబుతున్న ప్రజలు అవి పెడచవని పెడుతున్నారు. ఎందుకంటే అవగాహన చేసుకునే సమయం కూడా ప్రజలకు లేకుండా పోతుంది. ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ ఉండడం ద్వారా అలా చెప్పింది ఇలా వదంతులు ఆ నోట ఈ నోట సిటీ అంతా పాకింది... నిజానికి ఒక్క ఊరు అయితే అబద్ధానికి వంద ఊర్లు అన్నట్టు.. గ్యాస్ కొలత పెట్రోలు డీజీలు మన దగ్గర చాలినంత ఉన్నాయి మరో అని మొత్తుకుంటున్నా ప్రజలు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదు.

నిజం అనే మాటను నమ్మే కన్నా అబద్ధాన్ని ఎక్కువగా నమ్ముతున్నారా ప్రజలు...

నిజమే అబద్ధం చెప్తే వెంటనే నమ్మేసి తమ జీవితాలను రోడ్డుపాలు చేసుకుంటారు చాలామంది.. దీనికి ఇప్పుడు ఉదాహరణ సరిగ్గా సరిపోతుంది. ప్రజలకు అసలు ఆలోచించే సమయం లేకుండా పోతుంది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ కి బుక్ చేసుకోవడానికి ఎలాంటి షరతులు లేకుండా హాయిగా బుక్ చేసుకుంటున్నారు అని చెబుతున్న పెట్రోల్ డీజిల్ అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా పంపిస్తున్నామని చెబుతున్న ప్రజలు ఇవేవీ పట్టించుకోకుండా పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరడం చూస్తుంటే జనానికి వాస్తవం కంటే వదంతులే ఎక్కువగా నమ్మే ప్రజలు ఉన్నారా అన్న నమ్మకం కనిపిస్తోంది. ఇక ఎల్పిజి పిఎన్జి గ్యాస్ ల గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సూచన జారీ చేసింది. గత నెల నుంచి 2.5 లక్షల ఎల్పిజి గ్యాస్ నుంచి బదిలీ చేసినట్టుగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్న ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.. నిజానికి ఎల్పీ గ్యాస్ కొరత లేనప్పటికీ పిఎన్జి గ్యాస్ను వినియోగించడం వినియోగదారులకు అలవాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు అందడంతో రాష్ట్ర ప్రభుత్వాలు పిఎన్జి గ్యాస్ వాడేవాళ్లకు నజరానా బంపర్ నజరానా ఇచ్చే యోచనలో కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

నిజానికి వదంతులు నమ్మకుండా వాస్తవాలను తెలుసుకొని ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలిగితే పెట్రోల్ బంకులో ఈ బారులు కనిపించవు. అలాగే ఎల్పిజి గ్యాస్ వాడగానే తగ్గిస్తూ పిఎన్జి గ్యాస్ వాడకాన్ని కూడా ప్రజలు అలవాటు చేసుకుంటే వినియోగదారులకు ఖర్చుతోపాటు నజరానా అందే అవకాశాలు కనిపిస్తున్నాయి... ఇవేవీ పట్టించుకోకుండా సోషల్ మీడియాలో వదంతులు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతూ మరొకరిని ఇబ్బంది పెట్టే విధంగా తమ బ్రతుకులు మార్చుకోవద్దని ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకొని ప్రతి ఒక్కరికి వాస్తవాన్ని చేరవేసే విధంగా మారాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తెలుసుకోవాలి.



## రైతన్న మీకోసం

జయభేరి, ప్రకాశం :

దొనకొండ మండలంలోని "రైతన్న మీకోసం కార్యక్రమం" అన్ని రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో టీం సభ్యులు అయినటువంటి పశుసంవర్ధక సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి ,ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, పిఎసిఎస్, మార్కెటింగ్ అధికారులు, నీటి సంఘం సభ్యులు, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వీరందరూ ప్రతి రైతు కుటుంబాన్ని కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని అందించి రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొనకొండ మండల వ్యవసాయ అధికారి వి. బాలకృష్ణ నాయక్ ఆరవల్లిపాడు, వద్దిపాడు, పడమటి వెంకటాపురం గ్రామాలలో జరుగుతున్నటువంటి రైతన్న మీకోసం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతన్న మీకోసం 6 రోజుల వారోత్సవాలలో (16032026 నుండి 18032026 వరకు మరియు 23032026 నుండి 25032026 వరకు) భాగంగా జరగబోవు రైతన్న మీకోసం రైతు కుటుంబాల సర్వేని గ్రామ వ్యవసాయ సహాయకులు సమర్థవంతంగా నిర్వహించి, ఈ కార్యక్రమం యొక్క 5 విధానాల కార్యాచరణ అయినటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి రైతన్నకు పెట్టుబడి సాయం తదితర అంశాల గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ, పెట్టుబడి తగ్గించి అధిక లాభం పొందే విధంగా ప్రకృతి వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించాలని తెలియజేశారు. పాడి రైతులకు కూడా సాంకేతిక సలహాలు అందించి వారి ఆదాయాన్ని పెంచే దిశగా ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఉన్నటువంటి గ్రామ వ్యవసాయ సహాయకులు " ఏపీ ఎయిమ్స్" యాప్ వలన కలిగే ప్రయోజనాలను గురించి మరియు క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు గురించి రైతులకు వివరించాలని, ఇంకా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోకుండా మిగిలి ఉన్న రైతులను గుర్తించి పూర్తిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్, సురేంద్ర, వీరాంజనేయులు, కమల, విన్ని బాబు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో నాటి వేదన బాధ..



జయభేరి, విజయనగరం జిల్లా :

ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతను కాపాడటంతోపాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా నెలిమర్ల నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం గిరి ప్రదక్షిణ మార్గాన్ని బుధవారం వర్చువల్ గా పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. సీతారామునిపేట కూడలి నుంచి నీలాచలం కొండ వరకు రూ.3.40 కోట్ల ఉపాధి హామీ నిధులతో 3.70 కిలోమీటర్ల మేర ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ , పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యులు లోకం మాధవి, పూసపాటి అదితి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “భారత దేశంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో రామతీర్థం ఒకటి. ఈ క్షేత్రంలో రామాయణ, మహా భారత కాలం నాటి ఆనవాళ్లు ఉన్నాయి. అంతటి పవిత్రత కలిగిన రామతీర్థం కొండ చుట్టూ భక్తితో ప్రదక్షిణ చేస్తే ముక్తిని పొందుతారన్నది భక్తుల నమ్మిక. అందుకే వైకుంఠ ఏకాదశి, శివరాత్రి పర్వదినాల్లో బోదికొండగా పిలుచుకునే రామతీర్థం గిరి చుట్టూ వేలాది మంది భక్తులు ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకుంటారు.

రామతీర్థం గిరి ప్రదక్షిణ మార్గం గతంలో రాళ్లు, రప్పలు, ముళ్ల కంపలతో నిండి ఉండేది. గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులు కష్టమైనా ఆ మార్గంలోనే నడిచేవారు. ఈ విషయాన్ని స్థానిక శాసన సభ్యురాలు లోకం మాధవి తోపాటు కొందరు భక్తులు నా దృష్టికి తీసుకువచ్చారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆలయాల పవిత్రతను సంరక్షించే చర్యల్లో భాగంగా రామతీర్థం కొండ చుట్టూ రోడ్డు నిర్మించే బాధ్యతను భుజాన వేసుకున్నాం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ. 3.40 కోట్లు వెచ్చించి గిరిప్రదక్షిణ మార్గంలో బీటీ రోడ్డు నిర్మించాం. అధికారుల సహకారంతో శ్రీరామనవమికి రెండు రోజుల ముందే రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయాల పవిత్రతను కాపాడే చర్యల్లో భాగంగా గడచిన 20 నెలల కాలంలో ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, సాస్కీ నిధులు రూ. 40 కోట్లకు పైగా వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 22 ప్రధాన ఆలయాలకు రోడ్ల సౌకర్యం కల్పించాం. శివరాత్రికి ముందు శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చాం. కోటప్పకొండ గిరిప్రదక్షిణ మార్గంలో రోడ్డు మంజూరు చేశాం. ఈ రోజున రాములవారి భక్తుల కోసం రామతీర్థం గిరిప్రదక్షిణ రోడ్డుని అందుబాటులోకి తెచ్చాం. గత ప్రభుత్వ పాలనలో రాముల వారి విగ్రహానికి శిరచ్ఛేదం వేదన కలిగించింది గత ప్రభుత్వం హయాంలో ఇదే రామతీర్థం పుణ్యక్షేత్రంలో రాములవారి విగ్రహం శిరచ్ఛేదం చేస్తే కోట్లాది మంది హిందువు భక్తులు బాధకి గురయ్యారు. వారిలో నేనూ ఒకడిని. ఆ ఘటన తీవ్ర వేదన కలిగించింది. ఈ రోజున ఆలయానికి గిరి ప్రదక్షిణ మార్గాన్ని సుందరంగా నిర్మించడం ద్వారా స్వామిని ఈ రూపంలో సేవించుకునే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నాను. సంస్కృతి సంప్రదాయాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుంది” అన్నారు.

# డ్రగ్స్ మత్తుమందులకు వ్యతిరేకంగా పోరాడుదాం

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి పిలుపు

**జయభేరి, పరవాడ:**




దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా బుధవారం పరవాడ మండల కేంద్రమైన పరవాడలో, మండల పరిషత్ కార్యాలయం జంక్షన్ లో డ్రగ్స్ గంజాయి వ్యతిరేక ర్యాలీ ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. గంజాయి మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల బారినపడిన యువత, విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. తమ బిడ్డలపై కోటి ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఆవేదన అంతా ఇంతా కాదు. ప్రశాతంగా, ఆహ్లాదకరంగా వుండే ప్రాంతాలు అశాంతికి నిలయాలుగా మారుతున్నాయి. డ్రగ్స్, గంజాయి వ్యాపార మాఫియా తమ అక్రమార్జన కోసం యువత, విద్యార్థుల నిండు జీవితాలను బలి తీసుకుంటున్నాయి గని శెట్టి అన్నారు. యువత, విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడాలని. తల్లి దండ్రుల ఆశలు నెరవేరాలి. ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణం ఏరియాల్లో, విద్యాసంస్థల్లో వుండాలి. మత్తుమందులను తరిమికొట్టాలి. వీటి బారినపడే వారిని నిరోధించాలి. అందుకే డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వద్దు. ఆరోగ్యం, జీవితం ముద్దు అనే లక్ష్యంతో యువత ముందుకు సాగాలని గని శెట్టి పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను వ్యతిరేకించే ప్రతి సంఘం, సంస్థ, సమాజాభివృద్ధి కాముకులు ఈ క్యాంపెయిన్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.మత్తు పదార్థాల గురికాకుండా కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని గంజాయి మత్తు పదార్థాల వ్యాపారస్తులపై ఉక్కు పాదం మోపాలని గని శెట్టిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకులు వెంకట అప్పారావు, ఆర్ నాయుడు,నరేష్, తరుణ్, సూర్య, దిలీప్, సత్తిబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్పంచుల ఫోరం ప్రచార కార్యదర్శిగా చౌక్లా తండా సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 25 :**

జిల్లా సర్పంచుల ఫోరం ప్రచార కార్యదర్శిగా తుర్కపల్లి మండలం చోక్ల తండా సర్పంచ్ భూక్య రాజారామ్ నాయక్ నియమితులైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు సౌధాని భూమన్నకు, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. అనునిత్యం సర్పంచుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

# మంచినీటి పైప్ లైన్ పనులకు శ్రీకారం

- వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు - మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి వెల్లడి

**జయభేరి, శామీర్ పేట్, మర్చి 25:**



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు లాల్ గాడిమలక్ పేట లోని శివాలయం కట్ట నుండి ఎస్సీ కాలనీ ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ వరకు చేపట్టనున్న మంచినీటి పైప్ లైన్ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యలను అధిగమించేందుకు గాను ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మున్సిపల్ జనరల్ నిధుల నుంచి సుమారు 7 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కన్ రెడ్డి మాలతి మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు కైరా గణేష్, స్వప్న రాంప్రసాద్ గౌడ్, మౌనిక బాబు, గుర్కల దీప, గాదె వెంకటేశ్, గూదే వెంకటేష్, ఎల్లు దీపిక, మౌనిక వంగరి, సరసం వనజ, సామల జశ్వంత్ రెడ్డి, ఏ ఈ ఈ సనా షాహిన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# భార్యపై కోపంతో రెండేళ్ల కూతురుని కడతేర్చిన తండ్రి

- సపోటా పండులో ఎలుకల మందు కలిపి హత్య,
- అనంతరం తాను ఆత్మహత్యాయత్నం

**జయభేరి, యాదాద్రి భువనగిరి :**

సంస్థాన్ నారాయణపురం మండలం లక్ష్మమ్మగూడెంలో తమ కూతుళ్లు మేఘన(2), మయూరి(9 నెలల)తో రవి, స్వాతి అనే దంపతులు నివసిస్తున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా, మూడు నెలల క్రితం చిన్న కూతురిని తీసుకుని స్వాతి పుట్టింటికి వెళ్లగా, తండ్రితో పెద్ద కూతురు వుంటోంది. పెద్ద కూతురుని కూడా తన వద్దకే పంపాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా, పెద్ద మనుషుల సమక్షంలో దంపతులు, వారి కుటుంబ సభ్యులు చర్చలు జరిపారు. పరువు పోయిందనే కోపం, కూతురు దూరం అవుతుందనే బాధలో, తన పెద్ద కూతురుకి సపోటా పండులో ఎలుకుల మందు కలిపి ఇచ్చి, తాను కూడా ఎలుకల మందు తాగి రవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వారిని ఆసుపత్రికి తరలించారు. చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందింది. రవి పరిస్థితి విషమంగా వుంది. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ శిబిరం




**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 25 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సూపర్వైజర్లు, బిఎల్ఓ లకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ మండలంలో ఏప్రిల్ నెలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఓటర్కు బిఎల్ఓలు ఎన్యురేషన్ రెండు ఫారాలను అందజేస్తారని తెలిపారు. మూడు రోజుల్లో రెండు ఫారంలను బి ఎల్ వో లు పూర్తిగా నింపి ఒక ఫారం ను ఓటర్కు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంపై మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, మాస్టర్ ట్రైనర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది దుర్గా నవరాత్రి ఉత్సవాలు

**జయభేరి, చెన్నూరు, మార్చి 25 :**



స్థానిక విశ్వకర్మ భవనంలో ఉగాది దుర్గా నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు లలితా సహస్ర పారాయణము అమ్మవారి పూజ అభిషేకము అష్టోత్తరశతనామాలు మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం 7వ రోజు మంగళవారం రాత్రి ప్రముఖ భక్తకవి వాగ్గేయకారులు మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పలుమార్లు ఉత్తమ కవి అవార్డులు గ్రహీత ఆధ్యాత్మికవేత్త వెంకటేశ్వర స్వామి ఉపాసకులు కట్ల శ్రీనివాసాచార్యులచే గాన కచేరి నిర్వహించారు. తను రచించి స్వరపరిచిన కీర్తనలు ఆలపించగా భక్తులను ఎంతగానో అలరించాయి. బొల్లంపల్లి వికాస్ చారి ప. రవీందర్ చారి తబలా సహకారం అందించగా రవి కీబోర్డు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ పట్టణ కమిటీ సభ్యులు అధ్యక్షులు శ్రీరామోజు సురేష్ బాబు, కార్యదర్శి రమేష్, కోశాధికారి శేఖర్, మండలాధ్యక్షులు తంగళ్ళపల్లి శేఖర్, ఆచార్యులు నా తంగారి సత్యనారాయణ, ఏలేశ్వరం, రవీంద్ర చారి, ఎంపీడీవో చిలుకూరి సత్యనారాయణ, స్వర్ణకార సంఘం కార్యవర్గం సందీప్ చారి, మొదలగు విశ్వబ్రాహ్మణులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కళాకారులకు శాలులతో సన్మానం చేశారు.

# చల్లా పరామర్శ




**జయభేరి, పరకాల, మార్చి 25:**

పరకాల పట్టణంలోని 12 వ వార్డుకు చెందిన కుమారి బండి చందు(23) మృతిచెందగా విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను ఓదారుస్తూ చందు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రామచంద్రుల స్వామివారి ఎదురుకోళ్ల సేవ

- 27న శ్రీ రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం
- వాసవి మాత ఆలయంలో ఏర్పాట్లు పూర్తి

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీ లక్ష్మణ అబ్బ ఆంజనేయ సీత సమేత శ్రీరామచంద్రుల స్వామివారి ఎదుర్కొళ్ల సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో బ్రహ్మశ్రీ హరిశంకర్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. అనంతరం మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే తీర్థ ప్రసాదం, అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 27న ఉదయం 8 గంటలకు శ్రీ అభయాంజనేయ లక్ష్మణ సమేత సీతారాముల వారికి పంచామృతాలతో మరియు పంచవర్ణాలతో అభిషేక కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం అభిజిత్ లగ్నం నందుయు ఉదయం 10:40నుండి 11:45 నిమిషముల సీత సమేత శ్రీ రామచంద్రుల స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జరగనుంది. స్వామి వారికి అమ్మవార్లకు తలంబ్రాల కార్యక్రమం, వసంతోత్సవం కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. అలాగే మహామంగళ హారతి కార్యక్రమం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు.మధ్యాహ్నం 1 గంటకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. కావున స్వామివారి అమ్మవార్ల కార్యక్రమానికి స్థానిక ఆర్యవైశ్యులు పట్టణ ప్రజలు భక్తులు అందరూ అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం శ్రీరామనవమి కమిటీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు కోరారు.

# ఆస్తి తగాదాలతో గొడ్డలితో దాడి చేసిన తమ్ముడు



**జయభేరి, మంచిర్యాల :**

చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన జోగురు రాజయ్య (48) పై ఆస్తి తగాదాల కారణంగా అతని తమ్ముడు, కుటుంబ సభ్యులు గొడ్డలితో దాడి చేశారు. ఈ దాడిలో రాజయ్య తీవ్రంగా గాయపడ్డారు. మొదట చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్ధాంత పరమైన కార్యకర్తలతో బలమైన పార్టీ నిర్మాణం

- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం
- బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, మార్చి 25 :**

సిద్ధాంతపురమైన కార్యకర్తలతోనే ఫలమైన పార్టీ నిర్మాణం అవుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు నెల్లి వర్ధన్ రెడ్డి అన్నారు.బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్, నార్సింగి కార్పొరేషన్, గండిపేట్ మండలాల్లో నిర్వహించిన దీనదయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్‌లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దీనదయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలతో నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉండటం బీజేపీకి అతిపెద్ద బలం అని పేర్కొన్నారు. సిద్ధాంత పరమైన కార్యకర్తలు, క్రమశిక్షణతో కూడిన బలమైన పార్టీ నిర్మాణం ఉంటే, తెలంగాణలో కూడా బీజేపీ త్వరలోనే అధికారంలోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవచ్చని, కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా పార్టీకి కొత్త ఉత్సాహం, దిశానిర్దేశం లభించిందని ఆయన పేర్కొన్నారు.



# సమృద్ధిగా పెట్రోల్, డిజిల్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జయభేరి, పెద్దపల్లి :**



జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్, డిజిల్ స్టాక్ ఉందని, ప్రజలు అనవసర భయాందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం పేర్కొన్నారు. పెట్రోల్, డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అనవసరపు ప్రచారాలు చేయడం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని, మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేదని, ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్ పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐఓసిఎల్, బిపిసిఎల్ , హెచ్ పి సిఎల్ ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్ , డీజిల్ కొనుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంకుల దగ్గర అవసరమైన మేర పెట్రోల్ డీజిల్ ఎప్పటికప్పుడు రీఫిల్ చేసేందుకు చర్యలు చేపట్టామని, జిల్లాకు సరఫరా రెగ్యులర్ గా జరుగుతుందని, మన రామగుండం లో ఉన్న ఐఓసిఎల్, హెచ్.పి.సి.ఎల్ డిపోల నుంచి పెట్రోల్ బంక్ లకు ఎప్పటికప్పుడు రీఫిల్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరు అనవసరపు భయాం దోళనలకు గురి కావద్దని, జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జయభేరి, మంచిర్యాల :**

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మహిళా సమాఖ్యల కొరకు చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీకే అప్పగించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి రెడ్డి

**జయభేరి, యాదగిరిగుట్ట, మార్చి 25 :**



విద్యుత్ ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సులనుఆర్టీసీ సంస్థకే అప్పగించాలని,ప్రైవేటు వాళ్లకు ఇవ్వొద్దు అని, ఆర్టీసీ సంస్థను పరిరక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణ పేరుతో ఆర్టీసీలో విద్యుత్తు బస్సులను ఏర్పాటు చేసి ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేయాలనే కుట్రలను మానుకోవాలని అన్నారు.

బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 ఎంవీ యాక్ట్ తీసుకొచ్చి ఆర్టీసీ డ్రైవర్లను బాధ్యులుగా చేస్తూ ఎక్కువ పెనాల్టీలు వేస్తూ మానసిక వేదనకు గురి చేస్తుండన్నారు. ప్రజల రవాణా సౌకర్యం కోసం ఏర్పడ్డ ఆర్టీసీఆస్తులను కాజేయాలనే కుట్రతో విద్యుత్ బస్సులను ప్రైవేటు వారి ఆధీనంలోకి తీసుకురావాలని చూస్తుందన్నారు. 2017 సంవత్సరంఏరియర్స్ బకాయిలు 2021, 2025 సంవత్సరం పే స్కేల్ అమలు చేయకుండా ఆర్టీసీ కార్మికులతో వెట్టి చేయిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణ కోసం విద్యుత్ బస్సులు వినియోగించి పాత డీజిల్ బస్సులను ఇతర జిల్లాలకు పంపించాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆర్.నరసయ్య, యాదప్ప,నూకల భాస్కర్ రెడ్డి,ఎస్కే షరీఫ్,ఈశ్వర్ రెడ్డి, జానయ్య,శ్రీనివాస్, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఫౌండేషన్ నుండి 5000 రూపాయల ఆర్థిక సహాయం

**జయభేరి, దేవరకొండ :**

డాక్టర్ నక్క అఖిలేశ్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, దేవరకొండ కు చెందిన దువ్వ ప్రవీన్ దంపతుల చిన్నారికి అపెండిక్స్ ఆపరేషన్ జరిగిన సందర్భంలో, ఆపరేషన్ సమయంలో పేగు తెగిపోవడంతో లోపల ఇన్ఫెక్షన్ ఏర్పడింది. వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మా ఫౌండేషన్ తరఫున ₹5,000 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కోశాధికారి నక్క అన్వేష్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.


## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ




**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 25 :**

తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచు రజిని సురేందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 95 గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ శేఖర్ , వెటర్నరీ అసిస్టెంట్ శంషుద్దీన్, రాఘవేందర్, గోపాలమిత్ర వీరు, బాలేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో బ్రహ్మోత్సవాల ప్రారంభం



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 25 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉదయం గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రతిష్ట దేవతలకు అభిషేకం, అర్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మూడు రోజులపాటు వేడుకలు కొనసాగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజున ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర కలశాభిషేకం, పంచామృతాభిషేకం, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి మూల మంత్ర సహిత రుద్ర హోమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 25 :**

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని తహసిల్దార్ రవి కుమార్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని ఎస్టీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెనూలో భాగంగా ఉదయం రాగిజావ, మధ్యాహ్నం సన్నబియ్యంతో అన్నం, కూరగాయలతో కూడిన పప్పు/కూరలు సకాలంలో, శుభ్రంగా అందించాలి. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, హాస్టల్ వార్డెన్ స్వరాజ్యం, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక

- మెగా వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ సోమల వెంకటేశం యాదవ్

**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 25 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ సోమల వెంకటేశం యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ యశోద, డాక్టర్ రుచిరా రెడ్డిలు మాట్లాడుతూ ఈ క్యాంపులో ప్రత్యేక వైద్య నిపుణులు, వివిధ అనారోగ్యం సమస్యలు జనరల్ మెడిసిన్, స్త్రీలు, ఎముకల, కంటి, పిల్లల, డెంటల్ సర్జన్లచే మండల పరిధిలోని 125 మంది అనారోగ్య వ్యక్తులకు పరీక్షలు చేసి చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, సిహెచ్ఓ రాజయ్య, పిహెచ్ఎన్ బిస్మిల్లాబి, హెల్త్ దయామని, ఎంపిహెచ్ఎ జానీ పాషా, సునీల్ కుమార్, కరీంబి ఏఎన్ఎం సుహాసిని, ఫార్మసిస్ట్ సిద్దేశ్వర్, అంజలి, ఉమారాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక అజ్మీర్ యాత్రకు బయలుదేరిన మైనార్టీ సోదరులు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి చెందిన మైనార్టీ సోదరులు బుధవారం ఆధ్యాత్మిక అజ్మీర్ యాత్రకు బయలుదేరి వెళ్లారు. స్థానికులైన దాదాపు 15 మందికి పైగా మైనార్టీ సోదరులు అజ్మీర్ దర్గాను దర్శించుకోవడానికి బయలుదేరి వెళ్లారు. అక్కడ వారు అజ్మీర్ దర్గాను దర్శించుకుని దర్గాపై పూల చాదర్ లు కప్పి అక్కడ జరిగే ప్రత్యేక ఫాతెహా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మున్సిపాలిటీ చౌదర్ పల్లి లో బుధవారం కురవ పద్మమ్మ, చంద్రయ్యల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. అలాగే గ్రామంలో కురువ జయమ్మ, రాములు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, సొంతింటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు తమ కుటుంబం తరఫున ఎమ్మెల్యే సతీమణి నూతన వస్త్రాలు అందజేశారు. లబ్ధిదారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీఓ



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వారి ఖాతాలో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయో.. లేదో.. వారిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి వీధి రోడ్లు, డ్రైనేజీ, పల్లె ప్రకృతి వనంలను సందర్శించి సమస్యలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్వాయిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రామ చంద్రయ్య, సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ గోవర్ధన్ నాయి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రవర్ధన్ రెడ్డి, వెంకటయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టకు అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

- మున్సిపల్ ఛైర్మన్ గుండ్లపల్లి వాణి-భరత్ గౌడ్

**జయభేరి, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్టకు అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 11 వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో యాదగిరిగుట్టకు రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, రోడ్లు,డ్రైనేజీ,తాగునీటి తదితర అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం మున్సిపల్ 11వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ 11వ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పన పట్ల సంపూర్ణ శ్రద్ధతో కృషి చేస్తున్నామని ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ తెలిపారు. ఒక్కొక్కటిగా 11వవార్డులో నెలకొన్న అన్ని సమస్యలను ప్రజలు మెచ్చే విధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ ఛైర్మన్ బరిగె రమ్య రాంచందర్,మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బూడిద మధు, బబ్బూరి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ సలీం, కాంగ్రెస్ నేతలు బందారపు భిక్షపతి, ఎరుకుల హేమందర్, డాక్టర్.గిరిధర్, జీవన్ రెడ్డి, నువ్వుల రమేష్, శోభరాణి, గుడ్ల నరేష్, సూదగాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది కేసిఆర్ ప్రభుత్వమే

- బిఆర్ఎస్ లో చేరిన వారికి సముచిత స్థానం
- బిఆర్ఎస్ లో భారీగా చేరికలు
- గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ డిసిసిబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**జయభేరి, యాదగిరిగుట్ట :**



కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారని, రాబోయేది కేసిఆర్ ప్రభుత్వమేనని మాజీ డీసీసీబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నివాసంలో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి వారికి పార్టీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవమిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలకు మోసపోయామని చాలామంది బీఆర్ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మోతే నరసింహ, విజయ్, శ్రీరాములు, స్వామి, తూర్పాటి బాల నరసింహ, శంకర్, మిర్యాల నాగార్జున, కళ్యాణ్, దావీద్, సల్ల ప్రవీణ్, కళ్లెం మల్లేష్ పరశురాం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బిఆర్ఎస్ నేతలు ముక్కెర్ల సతీష్ యాదవ్, మాటూరి బాలయ్య గౌడ్, రాజేష్, పురుషోత్తం, బాలు తదితరులు పాల్గొన్నారు,

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు



**జయభేరి, పరవాడ:**

విజయవాడ తాడేపల్లి వైస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలికుడు పైల శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటివల మాడుగుల నియోజకవర్గ పరిశీలికులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయనతో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి, మాడుగుల మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యలనాయుడు మాజీ సీఎం జగన్ని కలిశారు.ఈ సందర్భంగా పైల మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు, మాడుగుల నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ అభివృద్ధి కార్యక్రమాల, నూతన కమిటీలు పై చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని పైల శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువ కావాలని మాజీ సీఎం వైఎస్ జగన్ సూచించారని అయన తెలిపారు.

# వ్యూహాత్మకంగా దెబ్బ తీస్తున్న రేవంత్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 25:**




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా బలహీనం చేయాలనుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆయన మొదటగా ఆ పార్టీ ముఖ్యనేతలను బలహీనం చేయాలనుకుంటున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల కంచుకోటలను బద్దలు కొట్టాలనుకుంటున్నారు. సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్ల ఈ మూడు కేవలం నియోజకవర్గాలు మాత్రమే కాదు, బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఈ కోటలనే లక్ష్యంగా చేసుకుని, గులాబీ దళపతులైన హరీష్ రావు, కేసీఆర్, , కేటీఆర్‌లను రాజకీయంగా బలహీనపరిచేందుకు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో అధికారాన్ని నిలబెట్టుకోవాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు బీఆర్ఎస్ అగ్రనేతల సొంత నియోజకవర్గాల్లో ఆ పార్టీని నామరూపాలు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. సిద్ధిపేటలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం దీనికి స్పష్టమైన సంకేతం. హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధిపేటలో అడుగుపెట్టిన రేవంత్, అక్కడ అభివృద్ధిలో లోపాలను ఎత్తిచూపుతూనే, రాజకీయంగా ఆధిపత్యం సాధించేందుకు పావులు కదుపుతున్నారు. కేవలం గెలవడమే కాదు, ప్రత్యర్థి నాయకత్వాన్ని స్థానికంగా దెబ్బతీయాలన్నది రేవంత్ మాస్టర్ ప్లాన్. రేవంత్ రెడ్డి అనుకుంటున్నంత సులభంగా ఈ మూడు నియోజకవర్గాల్లో మార్పు రావడం అసాధ్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సిద్ధిపేటలో హరీష్ రావుకు ఉన్న వ్యక్తిగత ఇమేజ్, గజ్వేల్‌లో కేసీఆర్ పట్ల ఉన్న సెంటిమెంట్, సిరిసిల్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధి పనులు ఆ నాయకులను ప్రజలకు దగ్గర చేశాయి. ఈ ముగ్గురూ తమ నియోజకవర్గాల్లో కేవలం రాజకీయ నాయకులుగానే కాకుండా, కుటుంబ సభ్యులుగా స్థిరపడిపోయారు. వారిని ఢీకొనాలంటే కేవలం అధికార బలం సరిపోదు, అంతకు మించిన ప్రజాదరణ ఉన్న నేతలు కాంగ్రెస్ వైపు ఉండాలి. ప్రస్తుతం ఈ మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడం. సిద్ధిపేటలో హరీష్‌రావుకు దీటైన నాయకుడు కానీ, సిరిసిల్లలో కేటీఆర్‌ను అడ్డుకోగల చరిష్మా ఉన్న నేత కానీ ప్రస్తుతం కాంగ్రెస్‌లో కనిపించడం లేదు. ద్వితీయ శ్రేణి నాయకత్వం బలపడకుండా, కేవలం పైస్థాయి నుంచి చేసే విమర్శలు ఓట్లుగా మారవు. స్థానిక ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, బీఆర్ఎస్ అగ్రనేతల ప్రభావాన్ని తగ్గించగలిగే మాస్ లీడర్ల అవసరం కాంగ్రెస్‌కు ఉంది. రాజకీయాల్లో ఏదీ అసాధ్యం కాదు. గతంలో ఇంద్రుడిలా వెలిగిన ఎందరో అగ్రనేతలు తమ సొంత గడ్డపైనే ఓటమి పాలైన చరిత్ర ఉంది. రేవంత్ రెడ్డి వ్యూహం ప్రకారం.. ప్రభుత్వ పథకాలను ఈ నియోజకవర్గాల్లో సమర్థవంతంగా అమలు చేస్తూ, బీఆర్ఎస్ కేడర్‌ను ఆకర్షించడం ద్వారా ఆ కోటలను బీటలు వారేలా చేయవచ్చు. ముఖ్యంగా అభివృద్ధి పనుల్లో వివక్ష చూపుతున్నారనే ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడం రేవంత్ ముందున్న సవాలు. రేవంత్ రెడ్డి సంకల్పం గట్టిగానే ఉన్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుల నాయకత్వాన్ని మర్చిపోయేలా చేసే స్థాయి ఉన్న నేతలు స్థానికంగా ఎదిగితేనే కాంగ్రెస్‌కు అక్కడ భవిష్యత్తు ఉంటుంది. ఒకవేళ రేవంత్ రెడ్డి ఈ మూడు స్థానాల్లో కాంగ్రెస్‌ను బలోపేతం చేయగలిగితే, అది తెలంగాణ రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద మలుపు అవుతుంది. ఇప్పటికే అక్కడ బలమైన నేతల్ని గుర్తించి ప్రోత్సహించే వ్యూహాన్ని రేవంత్ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. ఈ మూడు నియోజకవర్గాల్లో బలమైన పోటీ ఇచ్చే అభ్యర్థుల్ని రెడీ చేసుకున్నా అది బీఆర్ఎస్ పార్టీ వ్యూహాల్లో కీలకమైన మార్పులు తెస్తుంది. మరి రేవంత్ రాజకీయం ఈ సారి ఆయన వ్యూహాలకు తగ్గట్లుగా సాగుతుందా?

# లంకెలపాలెం నుండి సబ్బవరం రోడ్ వీధిలైట్లు మరమ్మత్తులు చేపట్టండి

- **సంరక్షణ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు మడక శివ పార్వతి**

**జయభేరి, పరవాడ:**



గ్రేటర్ విశాఖ 85 వార్డు లంకెలపాలెం జంక్షన్‌లో సబ్బవరం రోడ్డులో కనీసం ఒక్క వీధిలైటు కూడా వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంరక్షణ సేవా సంస్థ అధ్యక్షురాలు మడక శివపార్వతి అన్నారు.
రాత్రి వేళల్లో లంకెలపాలెం జంక్షన్ నుండి సబ్బవరం రోడ్డులో ఉన్న జేఎన్ యు ఆర్ ఎం కాలనీకి, మంత్రి పాలెం, కన్నూరు, పెదముసిడివాడ గ్రామాలకు విధులు ముగించుకొని రోడ్డు మార్గం గుండా వెళ్లే వారికి ఇక్కడ చీకటిగా ఉండడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.
ముఖ్యంగా ఫార్మాసిటీలో పని చేసే మహిళలు, లంకెలపాలెం జంక్షన్‌కు నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చే వృద్ధులు మొదలైన వారు కనీసం ఒక్క లైట్ కూడా వెలగక కారు చీకటిగా ఉండడంతో ఈ మార్గం గుండా ప్రయాణం చేయడానికి భయపడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.
అదేవిధంగా ఈ మార్గంలో రోడ్డు విపరీతమైన గోతులు మయమై చీకటిలో కనిపించక ఇప్పటికీ చాలామంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు కూడా గురి అయ్యారని ఆమె తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ ప్రాంతం అంతా నిర్మానుష్యంగా ఉండడంతో దొంగల భయం కూడా ఇక్కడ ఎక్కువగా ఉందన్నారు.కాబట్టి జీవీఎంసీ అధికారులు లంకెలపాలెం జంక్షన్ నుండి సబ్బవరం రోడ్డులో కొత్త వీధిలైట్లు వేయడంతో పాటు పాడైన లైట్లు స్థానంలో కొత్త లైట్లు వేయాలని ఆమె కోరారు.

# బిజెపి మండల ప్రశిక్షణ తరగతులు ప్రారంభం

- **2 రోజులపాటు ప్రశిక్షణ తరగతులు**
- **శ్రీవిద్య మార్షల్ తపోవనం పాఠశాల వద్ద తరగతులు**
- **దేవరకద్ర, చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల నాయకులు హాజరు కావాలి**
- **బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి**

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ లో ఈనెల 28, 29 లలో బిజెపి మండల ప్రశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు బిజెపి పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈనెల 28న మొదటి రోజు సాయంత్రం 4 గంటల నుండి 29న సాయంత్రం 6 గంటల వరకు ఈ ప్రశిక్షణా తరగతులు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ ప్రశిక్షణ తరగతులను దేవరకద్ర మండలం గోపనపల్లి గేట్ సమీపంలోని శ్రీవిద్య మార్షల్ తపోవనం ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిక్షణకు వచ్చేవారు అందరూ 2 రోజులపాటు తరగతులు నిర్వహించే ప్రాంతంలోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతులకు బూత్ అధ్యక్షులు మరియు (బిఎల్ఎ 2) వివిధ మోర్చాల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల కమిటీ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, హాజరుకావాలని ఆయన కోరారు. ఈ ప్రశిక్షణా తరగతులకు హాజరయ్యే వారికి భోజన వసతి తోపాటు గృహ వసతి ఏర్పాటు చేసినట్లు కొండ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు యామపాశం వాలిడేషన్ యాక్ట్ 2025 ఉపసంహరించాలి

**జయభేరి, దేవరకొండ :**




భారతదేశం పార్లమెంట్లో మార్చి 2025లో కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రధాన మంత్రి నాయకత్వంలో వాలిడేషన్ యాక్ట్ 2025 ఆమోదం పొందడం 01.01.2026 ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు డిసెంబర్ 2025 నాడు ఎంత పెన్షన్ ఉంటే జీవితకాలం అంతే కరువు బత్యం ఉండదు, PRC ఉండదు అని చట్టం చేయడం జరిగినది. ఇది ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చేస్తున్న దగాను వ్యతిరేకిస్తూ RDO, MRO ల ద్వారా జిల్లా కలెక్టర్ కి అక్కడ నుండి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద మోడీ కి చేరునట్లు మెమోరడం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్ర ప్రవేశ పెట్టిన వాలిడేషన్ యాక్ట్ 2025 రిటైర్డ్ ఉద్యోగులకు యమపాశం లాంటిదని, K S నకార 1980లో 15 సంవత్సరాలు పోరాటం చేసి సాధించిన పెన్షన్ బిక్షకాదని తెలుసుకొని వాలిడేషన్ యాక్ట్ 2025 రద్దు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య,సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, గంధం వసంత, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, కార్యవర్గం సభ్యులు బొలుసాని సత్యనారాయణ, తాడిశెట్టి సుదర్శన్, మునిని వీరయ్య, మౌలానా, వెంకన్న, గుమ్మడవల్లి కోటయ్య, సల్వాది పెద్దులు, లాలు నాయక్ 40 మంది సభ్యులు పాలుగొన్నారు.



# మన్యం కొండ హుండీ ఆదాయం 44.90 లక్షలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపును బుధవారం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన హుండీ లెక్కింపు రాత్రి 7 గంటలకు ముగిసింది. దీంతో భక్తులు హుండీ పరంగా వేసిన ఆదాయం రూ. 44 లక్షల 90 వేల 43ల ఆదాయం వచ్చింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణా ధరణి, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, మహబూబ్ నగర్ జిల్లా సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గోపులాపూర్ లో శివరామ కోటి జపగీత జ్ఞాన యజ్ఞం




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్ద గోపులాపూర్ లో బుధవారం శివ రామకోటి జప గీత జ్ఞాన యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువు జగదీశ్వర చార్యులు ఆధ్వర్యంలో ఈ సామూహిక యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, సువర్ణ దంపతులతో పాటు ఆయా దంపతులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లుడే హంతకుడు

**జయభేరి, మేడ్చల్ :**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకుర్ భరత్ నగర్ లో ఘోరం చోటు చేసుకుంది. అంజూ (45) కి ఇద్దరు కుమార్తెలు. ఆరు నెలల క్రితం అంజు కనపడటం లేదని తన పెద్ద కుమార్తె జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. అప్పటినుంచి కేసు నమోదు చేసుకున్న జవహర్ నగర్ పోలీసులు విచారణ చేయగా, చిన్న కుమార్తె, ఆమె భర్త అయిన కుమార్ సింగ్ మీద అనుమానం రావడంతో, తమదైన శైలిలో విచారించగా, చంపి పూడ్చి పెట్టినట్లు మొత్తం ఒప్పుకున్నారు. కౌకూర్ భరత్ నగర్ లో చంపి పూడ్చి పెట్టిన మృతదేహాన్ని, పోలీసుల సమక్షంలో వెలికి తీసిన్నట్లుగా విశ్వసనీయ సమాచారం.



# పశువుల సంత వేలంపాట మూడు కోట్ల 80 లక్షల ఒక వెయ్యి

**జయభేరి, కొండ మల్లేపల్లి :**

కొండమల్లేపల్లి పశువుల సంత ఈసారి రికార్డు స్థాయిలో నిలిచింది. బహిరంగ వేలంపాటలో ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో, కల్వకుర్తికి చెందిన వర్కాల భాస్కర్ రెడ్డి చివరికి పైచేయి సాధించారు. భారీ పోటీ మధ్య ఆయన రూ. 3 కోట్లు 80 లక్షల 1,000 రూపాలకు కు సంత హక్కులను దక్కించుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి ధర గణనీయంగా పెరగడం విశేషం. గత ఏడాది ఇదే సంత రూ. 1 కోటి 22 లక్షలు 55 వేలుకు కుదిరగా, ఈసారి మూడు రెట్లు పైగా పెరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పశువుల వ్యాపారంలో పెరుగుతున్న చురుకుదనం, మార్కెట్‌కు ఉన్న డిమాండ్ ఈ పెరుగుదలకు కారణమని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ భారీ వేలంపాటతో కొండ మల్లేపల్లి సంత మరోసారి ప్రాధాన్యం పొందింది.

# సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై అజ్మీరా రమేష్




**జయభేరి, కొండమల్లేపల్లి :**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ అన్నారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్మార్ట్ ఫోన్ లకు లింకులు పంపుతున్నారని వాటిని ఓపెన్ చేస్తే నష్టపోతారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో నేరస్తులకు ఓటీపీ చెప్పకూడదని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, బండి నడిపేటప్పుడు ఫోన్ వాడకూడదని అన్నారు. యుక్త వయసులో ఉన్న పిల్లలు స్మార్ట్ ఫోన్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు సూచనలు పాటించాలన్నారు. పిల్లలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ హద్దు మీరితే మందలించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ తో ఉపయోగం కంటే అనార్థాలే పెరిగాయని మనుషుల మధ్య ప్రేమానురాగాలు తగ్గాయన్నారు.బాల్య వివాహాలు చేయకూడదని, బాల్య వివాహాల వలన అనర్థాలు జరుగుతాయని సూచించారు. నిత్యం కొండమల్లేపల్లి మండల పరిధిలో ప్రజలకు, యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నా కొంతమంది ప్రజలలో మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనర్థాలు జరిగాక బాధపడే కన్నా ముందు జాగ్రత్తగా సక్రమ మార్గంలో నడవడం ఉత్తమమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్న అడిశర్లపల్లి సర్పంచ్ పందుల వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, రాము,పాండు, పేర్వాల వెంకటయ్య, శోభన్, వెంకటయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5 క్వింటాల PDS బియ్యం పట్టివేత



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల గ్రామానికి చెందిన బక్కతట్ల రామాంజి తండ్రి నారయ్య అను వ్యక్తి 11 బస్తాల సుమారు 5 క్వింటాల PDS బియ్యం ను తన ఇంటిలో అక్రమంగా దాచగా నమ్మదగిన సమాచారం మేరకు పెండ్లి పాకల గ్రామం వెళ్లి పట్టుబడి చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్సై అజ్మీరా రమేష్.

# కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

- **హాజరైన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి**



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలంలో దగ్నాపూర్ లో బుధవారం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేద మహిళలకు ఉపాధి కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కావున ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా హాజమ్మ, కోకో ఆర్డినేటర్ ఎల్లప్పలతోపాటు హెల్త్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర వైస్ చైర్మన్ కు సన్మానం

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డిని బుధవారం మరికల్ సర్పంచ్ గూప చెన్నయ్య ఘనంగా సన్మానించారు. అలాగే మరికల్ సర్పంచ్ భూపతి చెన్నయ్య ను కూడా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి సన్మానించారు. వీరిద్దరూ ఒకరికొకరు శాలువాలు కప్పుకొని చిరు సత్కారాలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు మరింత మేలు జరగాలని వారిరువురు ఆకాంక్షించారు.

# పేరంట్స్ కోసం.. 15 శాతం జీతాలు

■ రేవంత్ సంచలన నిర్ణయం

జయభేరి, హైదరాబాద్, మార్చి 25:



కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యతను మరిచి, వారిని రోడ్డున పడేస్తున్న కొందరు ప్రభుత్వ ఉద్యోగుల తీరుపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక సంచలనం అని చెప్పాలి. పదవి, హోదా ఉన్నా.. కన్నతల్లిదండ్రులకు పట్టెడు అన్నం పెట్టని వారికి ఈ కొత్త చట్టం ఒక గట్టి గుణపాఠం కానుంది. మమకారం కరువైన చోట కనీసం ఆర్థిక భరోసానైనా కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పం వేలాది మంది వృద్ధులకు కొండంత అండగా నిలవబోతోంది. ఈ చట్టం వెనుక ఉన్న నిబంధనలు, అది అమలులోకి వచ్చే తీరుపై లోటుగా విశ్లేషణ చేస్తే.. తల్లిదండ్రుల కోసం జీతంలో కోత తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. సదరు ఉద్యోగి జీతంలో 15 శాతం లేదా గరిష్టంగా ₹10,000 వరకు కోత విధించి,

ఆ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. దీనివల్ల వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లల దయాదాక్షిణ్యాలపై ఆధారపడకుండా, గౌరవంగా బతికే అవకాశం లభిస్తుంది. కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా, నేరుగా ఆర్థికపరమైన చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారి. ఈ వినూత్న నిర్ణయానికి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం 'తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్' అనే కొత్త చట్టాన్ని తీసుకురాబోతోంది.

ఈ బిల్లుపై ఈరోజు జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నారు. అనంతరం ఒకటి రెండు రోజుల్లోనే దీనిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టంగా మలిచే అవకాశముంది. ఒకసారి ఈ చట్టం అమల్లోకి వస్తే, తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే విచారణ జరిపి, ఆటోమేటిక్‌గా జీతం నుంచి కోత విధించే ప్రక్రియ ప్రారంభమవుతుంది. నైతిక బాధ్యత చాలా మంది ఉద్యోగులు తమ సొంత ఇల్లు, పిల్లల చదువుల పేరుతో తల్లిదండ్రులను దూరం పెడుతున్నట్లు అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం విధులే కాదు, నైతిక బాధ్యతలు కూడా ఉంటాయని ఈ చట్టం గుర్తు చేస్తోంది.

ప్రభుత్వం కేవలం జీతాలు ఇవ్వడమే కాకుండా, ఆ జీతంతో కుటుంబంలోని వృద్ధులకు న్యాయం జరుగుతోందా లేదా అన్నది కూడా పర్యవేక్షించనుంది. ఇది సమాజంలో వృద్ధాశ్రమాలకు వెళ్లే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది. ఈ చట్టం కేవలం శిక్షాత్మక చర్యలకే పరిమితం కాకుండా, సమాజంలో ఒక లోతైన మార్పును తీసుకురావాలనే లక్ష్యంతో రూపొందించబడింది. కేవలం ఆర్థిక పరమైన అంశాలనే కాకుండా, వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఎదుర్కొనే సామాజిక వివక్షను అరికట్టడం కూడా ఈ బిల్లులోని అంతర్లీన ఉద్దేశ్యం. ప్రభుత్వ ఉద్యోగులు సమాజంలో ఒక బాధ్యతాయుతమైన వర్గంగా ఉంటారు కాబట్టి, వారి నుంచే ఈ ప్రక్షాళన మొదలవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ చట్టం అమలులోకి వస్తే, అది కేవలం ఒక నిబంధనగా కాకుండా, ప్రతి ఇంట్లోనూ కన్నవారి పట్ల ఉండాల్సిన కనీస ధర్మాన్ని గుర్తుచేసే ఒక నైతిక భారంగా మారుతుంది. ఈ చట్టానికి సంబంధించిన మరిన్ని కీలక అంశాలు ఇక్కడ ఉన్నాయి:

వృద్ధాశ్రమాలకు చెక్ కుటుంబ వ్యవస్థకు బలం!

ప్రస్తుత కాలంలో వృద్ధాశ్రమాల సంఖ్య పెరిగిపోవడానికి ప్రధాన కారణం.. ఆర్థికంగా స్థిరపడిన పిల్లలు తమ తల్లిదండ్రులను భారంగా భావించడమే. ముఖ్యంగా స్థిరమైన ఆదాయం ఉండే ప్రభుత్వ ఉద్యోగులే తమ వారిని దూరం పెట్టడం అత్యంత విచారకరం.

ఈ కొత్త చట్టం ద్వారా, తల్లిదండ్రుల పోషణకు అవసరమైన కనీస మొత్తాన్ని వారి జీతం నుంచే నేరుగా అందించడం వల్ల, వృద్ధులు అనాథాశ్రమాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. ఇది మన భారతీయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేయడానికి మరియు వృద్ధులకు ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని ప్రసాదించడానికి ఒక గొప్ప మార్గంగా నిలుస్తుంది.

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం!

ఈ చట్టం అమలులో భాగంగా, కేవలం నిబంధనలు పెట్టడమే కాకుండా, తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక విభాగాన్ని లేదా కమిటీని ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఒకవేళ ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా తన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆధారాలతో సహా ఫిర్యాదు అందితే, తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకునేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఇది ప్రభుత్వ యంత్రాంగంలో ఒక జవాబుదారీతనాన్ని పెంచడమే కాకుండా, తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి సింహస్వప్నంలా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలవనుంది. భయంతోనైనా తల్లిదండ్రులను చూసుకోవడం మొదలుపెడితే, క్రమంగా వారి మధ్య ఉన్న దూరం తగ్గే అవకాశం ఉందని సామాజికవేత్తలు భావిస్తున్నారు. కన్నవారి రుణం తీర్చుకోలేకపోయినా, కనీసం వారికి ఆకలి బాధ లేకుండా చూడటం ప్రతి బిడ్డ కనీస ధర్మం. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం వృద్ధుల కళ్లలో వెలుగు నింపాలని చూస్తోంది.



## వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైస్సార్సీపీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు పిఎస్ రాజు

జయభేరి, పరవాడ:

విజయవాడ తాడేపల్లి వైస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మరియు పరవాడ మండలం జడ్పిటిసి పిఎస్ రాజు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న పార్టీ అభివృద్ధి కార్యక్రమాల , నూతన కమిటీ లు పై చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని పిఎస్ రాజు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువ కావాలని వైఎస్ జగన్ సూచించారని తెలిపారు.

## దేవరకద్రలో శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి

■ 27న సీతారాముల కళ్యాణం మహోత్సవం




జయభేరి, దేవరకద్ర :

దేవరకద్రలో ఈనెల 27న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏడాది స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా దేవస్థానం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆరోజు దేవస్థానం ఆవరణలో సీతారామ చంద్రమూర్తుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

## దేవాలయ సింహద్వారం భక్తి,విశ్వాసం సంప్రదాయాలకు ప్రతీక

■ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
■ దేవుని గుడి తండాలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము, దేవాలయ సింహద్వారం ప్రారంభోత్సవం
■ ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



జయభేరి, షాద్ నగర్, మార్చి 25 :

దేవాలయ సింహద్వారం అనేది దేవాలయానికి ప్రవేశ ద్వారం మాత్రమే కాదని, అది మన భక్తి,విశ్వాసం సంప్రదాయాలకు ప్రతీకని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం దేవుని గుడితండాలో శ్రీ లక్ష్మీఅలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సింహద్వారా ఆవిష్కరణ, కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, దేవునిగుడితండా సర్పంచ్ సుజాత హన్మంత్ నాయక్, పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి రాంచదర్, ఉపసర్పంచులు రవి నాయక్, జ్యోతి నరేందర్ రెడ్డి, నాయకులు బద్రునాయక్, నరేందర్, రామకృష్ణ హన్మంత్, శ్రీను, రతన్, దేవునిగుడి తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




చర్లపల్లి డివిజన్ పరిధిలోని IG colony గురించి అసెంబ్లీలో బండారి లక్ష్మారెడ్డి కాలనీ సమస్యలపై ప్రస్తావించారు. 2009లో Y. రాజశేఖర రెడ్డి పాలనలో ఇందిరా గృహకల్ప కాలనీలో ప్రస్తుతం పైకప్పుల లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, స్లాబ్ పగుళ్లు వంటి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. GHMC, R&B, వాటర్ వర్క్స్ శాఖలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం, సుమారు 5,000 మంది నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే కాలనీ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జయభేరి, ఉప్పల్

## కెసిఆర్ కలిసిన పరిష తరుణ్

■ 9వ వార్డమెంబెర్, జూబ్లీనగర్



జయభేరి, రేగొండ :

తెలంగాణ రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలపై సమగ్ర అవగాహన కలిగిన బుద్ధిజీవి... రాష్ట్ర ప్రజల భవితను బంగారుమయం చేయడానికి శ్రమిస్తున్న కర్మజీవి... దశాబ్దాల విషాద చరితను మార్చి, తిరగరాస్తున్న విధాత... మన అందరికీ స్ఫూర్తి ప్రదాత... మీ జననం తెలంగాణ ఉద్యమం. మీ ఉద్యమం తెలంగాణ స్వతంత్రం. మీ స్వప్నం భావితరాల బంగారు భారతదేశం, జనం మెచ్చిన నేత, తెలంగాణ రాష్ట్ర రథసారధి, మాజి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ని తమ ఫార్మహౌస్ లో కలవడం జరిగింది.

## ఏసీబీ వలలో ఎంవిఐ

జయభేరి, ఖమ్మం జిల్లా :

వైరా రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమేష్ దాడులు నిర్వహించారు. ఎంవిఐ వరప్రసాద్ అసిస్టెంట్ రాజశేఖర్ ఇటుక బట్టి వ్యాపారి నుంచి 24 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. కారులో అనధికారికంగా ఉన్న 50వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎంవిఐ వరప్రసాద్ ను అరెస్టు చేపారు. అక్కడ ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఇంటిపై సోదాలు చేపట్టారు.

## గద్దర్ అవార్డ్స్ లో స్కాం..!

■ రెండు కోట్లకు టెండర్... నాలుగు కోట్ల ఖర్చా...

జయభేరి, హైదరాబాద్, మార్చి 25 :




తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గద్దర్ అవార్డుల కార్యక్రమంలో కుంభకోణం జరిగిందా.. కోట్ల రూపాయలు దారి మళ్లాయా? ఇందులో ఇష్టారాజ్యంగా వ్యవహరించారా.. ముందుగా అనుకున్న దానికంటే.. ఎక్కువ ఖర్చు పెట్టారా.. ఇందులో ఎవరి పాత్ర ఎంత.. ఇప్పుడు ఇవే విషయాలను బయటపెట్టారు గులాబీ పార్టీ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్.గద్దర్ అవార్డుల పేరుతో తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా ఖర్చు చేసిందని శ్రవణ్ ఆరోపించారు. తెలంగాణ సంస్కృతిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. జ్యూరి సభ్యులను.. సినీ పెద్దలను అవమానించారని విమర్శించారు.. విచ్చలవిడిగా ఖర్చుపెట్టిన వ్యవహారంపై ప్రభుత్వం నోరు విప్పాలని.. ఎఫ్ డీ సీ చైర్మన్.. సంబంధిత మంత్రిపై చర్యలు తీసుకోవాలని శ్రవణ్ డిమాండ్ చేశారు. ఈనెల 19న హైటెక్స్ లో తెలంగాణ ప్రభుత్వం గద్దర్ ఫిలిం అవార్డులను అందజేత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతను విజ్ క్రాఫ్ట్ అనే ముంబైకి చెందిన కంపెనీకి అప్పగించింది. అయితే అందులో ఉన్న లెక్కలకు సంబంధించిన ఓ కాపీ బయటికి వచ్చింది. దీనిని శ్రవణ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.అవార్డుల ఫంక్షన్ లో శ్రేయ ఘోషల్ కు 1,65,00,000, దేవి శ్రీప్రసాద్ కు 60,00,000, దేవిశ్రీప్రసాద్ టెక్ రైడర్ కు 20,00,000, నిధి అగర్వాల్ కు 20,00,000, we unbeatable (special act) 10,50,000, classical act 6,50,000, వ్యాఖ్యాతలు సుమ, ప్రదీప్ కు 13 లక్షలు, కొరియోగ్రఫీ చేసిన వారికి 39,20,000, కాస్ట్యూమ్స్ కు ఐదు లక్షలు.. ప్రయాణానికి.. బస, భోజనాల ఖర్చుకు 60 లక్షలు.. రెడ్ కార్పెట్ యాంకర్లకు ఏడు లక్షలు.. హెయిర్.. మేకప్ వేసిన వారికి ఐదు లక్షలు.. మొత్తం ఆర్టిస్టుల ఖర్చు నాలుగు కోట్ల 11 లక్షల 20,000 బిల్లు అయింది.. వేదిక.. లైటింగ్.. ఇతర ఖర్చులకు భారీగా వెచ్చించారని శ్రవణ్ ఆరోపించారు. ఇక ఇదే డాక్యుమెంట్లో టెండర్ కాస్ట్ కాలంలో రెండు కోట్ల 13 లక్షలని ఉందని.. అయితే అసలు బిల్లు మాత్రం నాలుగు కోట్ల 11 లక్షల ఇరవై వేలని.. అనుకున్న దానికంటే రెండు కోట్లు అదనంగా ఖర్చు పెట్టారని శ్రవణ్ ఆరోపించారు. ఈ అదనపు ఖర్చును ఎఫ్డిసి చైర్మన్ లేదా సినిమాటోగ్రఫీ మంత్రి భరిస్తారా అని శ్రవణ్ ప్రశ్నించారు. విజ్ క్రాఫ్ట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చిన వ్యక్తులు ఎవరని.. తెలంగాణ ప్రాంతంలో ఎటువంటి ఏజెన్సీలు లేవా.. దీనికి ఏమైనా ఓపెన్ టెండర్లు పిలిచారా.. లేదా ప్రభుత్వం తమకు కావలసిన వారికి కట్టబెట్టిందా అని.. శ్రవణ్ ప్రశ్నించారు. తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు అలానే ఉండిపోయాయని.. కానీ ఒకరోజు ధూంధాం వేడుకకు నాలుగు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని శ్రవణ్ ప్రశ్నించారు.

## ఐటీ సిటీకి గండం...

జయభేరి, హైదరాబాద్, మార్చి 25 :

సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా వెలుగొందుతున్న భాగ్యనగర ఐటీ కోటకు బీటలు వారుతున్నాయా? దశాబ్ద కాలంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన ఐటీ రంగం.. ఇప్పుడు మొదటిసారిగా తిరోగమనం వైపు అడుగులు వేస్తోందా? కేవలం గణాంకాల తగ్గుదల మాత్రమే కాదు.. ఏఐ విసిరిన సవాలు.. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి హైదరాబాద్ ఐటీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. రాజకీయ విమర్శల వెనుక దాగి ఉన్న అసలు చేదు నిజం ఏమిటి? ఇది కేవలం ఒక తాత్కాలిక మందగమనమా లేక పెను సంక్షోభానికి సంకేతమా? అన్నది చర్చనీయాంశమైంది.హైదరాబాద్ ఐటీ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. గడిచిన దశాబ్ద కాలంగా అప్రతిహత వృద్ధితో దూసుకుపోయిన ఈ రంగంలో మొదటిసారిగా 'రివర్స్ ట్రెండ్' కనిపిస్తుండటం అటు నిరుద్యోగులను, ఇటు ఆర్థిక నిపుణులను కలవరపెడుతోంది. గణాంకాలు చెబుతున్న చేదు నిజం తెలంగాణ మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు రాజకీయ సెగలను మించి ఐటీ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 2023లో 9.46లక్షలుగా ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య, 2026 నాటికి 9.39 లక్షలకు పడిపోయిందని ప్రభుత్వం స్వయంగా గణాంకాల్లో వెల్లడించడం గమనార్హం. అంటే మూడేళ్ల కాలంలో సుమారు 7,000 ఉద్యోగాల తగ్గుదల నమోదైంది. సాధారణంగా ఏటా లక్షల్లో కొత్త ఉద్యోగాలు రావాల్సిన చోట.. ఉన్నవి తగ్గిపోవడం ఐటీ హబ్‌గా హైదరాబాద్ ప్రతిష్టకు సవాలుగా మారింది. ఈ తిరోగమనానికి కేవలం స్థానిక పరిస్థితులే కాకుండా అంతర్జాతీయ పరిణామాలు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో వేలాది మంది అవసరమయ్యే కోడింగ్, టెస్టింగ్ , సపోర్ట్ పనులను ఇప్పుడు ఏఐ సెకన్లలో చేస్తోంది. ఆటోమేషన్ వల్ల కంపెనీలు 'లీన్ మేనేజ్‌మెంట్' తక్కువ మందితో ఎక్కువ పని వైపు మొగ్గు చూపుతున్నాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి: అమెరికా, యూరప్ దేశాల్లో ఆర్థిక మాంద్యం భయాలు, వడ్డీ రేట్ల పెరుగుదల వల్ల ఐటీ ప్రాజెక్టుల బడ్జెట్‌లో కోతలు పడ్డాయి. మన ఐటీ రంగం ప్రధానంగా విదేశీ క్లయింట్లపై ఆధారపడటం వల్ల ఈ ప్రభావం నేరుగా ఇక్కడ కనిపిస్తోంది. పాత పద్ధతుల్లో సాగే సాఫ్ట్‌వేర్ మెయింటెనెన్స్ పనులు తగ్గిపోతున్నాయి. కంపెనీలు కేవలం హైలెవల్ నైపుణ్యం ఉన్నవారిని మాత్రమే తీసుకుంటున్నాయి, దీనివల్ల కొత్తవారికి అవకాశాలు దెబ్బతింటున్నాయి. ఆర్థిక వ్యవస్థపై పడనున్న 'చైన్ ఎఫెక్ట్' ఐటీ రంగం కేవలం కంప్యూటర్లకే పరిమితం కాదు. ఇది ఒక పెద్ద ఎకోసిస్టమ్. ఐటీ ఉద్యోగుల కొనుగోలు శక్తిపైనే హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్, హోటల్ రంగం, రవాణా, రిటైల్ వ్యాపారాలు ఆధారపడి ఉన్నాయి. ఉద్యోగాల కోత లేదా వేతనాల స్తబ్దత కొనసాగితే గృహ రుణాలు వినియోగ వస్తువుల విక్రయాలు తగ్గి, నగరం యొక్క మొత్తం ఆర్థిక చక్రం మందగించే ప్రమాదం ఉంది. ముందున్న మార్గం: నైపుణ్యమే ఆయుధం రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా ఐటీ రంగం ఇప్పుడు ఒక పరివర్తన దశలో ఉందన్నది కాదనలేని వాస్తవం. భవిష్యత్తులో కేవలం రొటీన్ పనులు చేసేవారికి చోటు ఉండదు. "పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ ఇది ముగింపు కాదు. జెనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కొత్త టెక్నాలజీలలో ఉద్యోగులు త్వరగా నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉంది." అని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా కేవలం ఉన్న కంపెనీలను కాపాడుకోవడమే కాకుండా, కొత్త పెట్టుబడులను ఆకర్షించేలా 'స్కిల్లింగ్ సెంటర్స్' పై దృష్టి పెట్టాలి. ఈ హెచ్చరికను గమనించి అప్రమత్తం కాకపోతే హైదరాబాద్ సాధించిన ఐటీ కీర్తి మసకబారే ప్రమాదం ఉంది.



# కళ్లు ఆరోగ్యంగా ఉండి కంటి చూపు మెరుగుపడాలంటే..

పూర్వం మనుషులకు వయస్సు మీద పడితేనే కంటి చూపు కాస్త మందగించేది. వృద్ధాప్యంలోనూ చాలా మందికి కంటి చూపు స్పష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులోనే చాలా మందికి కంటి చూపు మందగిస్తోంది. చిన్నారులు సైతం కళ్లద్దాలను ఉపయోగిస్తున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే కంటి చూపు మందగించడానికి ప్రధానంగా మనం తీసుకునే ఆహారమే ముఖ్య కారణమని వైద్యులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారాల వల్ల కంటి చూపు దెబ్బ తింటుందని వారు చెబుతున్నారు. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను ప్రస్తుతం చాలా మంది తింటున్నారు. వేపుళ్లు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, మాంసం వంటి వాటిని అధికంగా తింటున్నారు. వీటిల్లో ఉండే అనారోగ్యకరమైన కొవ్వులు రక్త నాళాల్లో పేరుకుపోతాయి. ఇవి కళ్లకు రక్త సరఫరాను తగ్గిస్తాయి. దీని వల్ల కళ్లకు కావల్సిన పోషకాలు లభించవు. దీంతో కంటి చూపు మందగిస్తుంది. ఇలా మనం తీసుకునే ఆహారాలు కంటి చూపు లోపించేందుకు కారణమవుతున్నాయి.

### ఈ ఆహారాలు మానేయాలి..

వైట్ బ్రెడ్, పాస్తా, చక్కెర పానీయాలు, బేకరీ ఆహారాలను తీసుకుంటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీర్ఘకాలంలో షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే కళ్లలో ఉండే రెటీనాలోని చిన్నపాటి రక్తనాళాలు దెబ్బ తింటాయి. దీని వల్ల డయాబెటిక్ రెటినోపతి వస్తుంది. దీంతో క్రమంగా కంటి చూపు మందగిస్తుంది. ఈ ఆహారాలు కూడా కంటి చూపు దెబ్బ తినేందుకు కారణం అవుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ఉప్పును కూడా అధికంగా తీసుకుంటున్నారు. దీని వల్ల బీపీ పెరిగితే కంటి రెటీనాపై ప్రభావం పడుతుంది. దీర్ఘకాలంలో ఇది కళ్లలో ద్రవాలు పేరుకుపోయేలా చేస్తుంది. దీని కారణంగా కళ్ల చుట్టూ వాపులకు గురవుతాయి. ఇది కూడా కంటి చూపుపై ప్రభావం చూపిస్తుంది. మద్యం అధికంగా సేవించే వారు తరచూ డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. దీని వల్ల కళ్లు తరచూ పొడిబారుతుంటాయి. దీర్ఘకాలంలో ఇది కంటి చూపు మందగించేందుకు, కళ్లలో శుక్లాలు ఏర్పడేందుకు కారణం అవుతుంది. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కంటి చూపు మందగిస్తుంది.

### వీటిని తీసుకోవాలి..

కంటి చూపు పెరిగేలా చేసేందుకు కూడా మనం ఆహారాలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి కంటి సమస్యలను తగ్గిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. పాలకూర, తోటకూర, పుదీనా, కొత్తిమీర వంటి ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకుంటే లుటీన్, జియాజాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి హానికర కిరణాల బారి నుంచి కళ్లను రక్షించడమే కాదు, కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. నారింజ, క్యారెట్లు, చిలగడదుంపలు, గుమ్మడికాయలను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది. మన శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. దీని వల్ల కంటి చూపు పెరుగుతుంది. ముఖ్యంగా కళ్లలోని కార్నియా సురక్షితంగా ఉంటుంది. రేచీకటి తగ్గుతుంది.

### ఇవి కూడా మేలు చేస్తాయి..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కళ్ల రెటీనాను సంరక్షిస్తాయి. కళ్లు పొడిబారకుండా చూస్తాయి. కళ్లలో ఎప్పుడూ ద్రవాలు ఉండేలా చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. ఇవి కళ్లలో ఉండే రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆయా రక్త నాళాలు వాపులకు గురికాకుండా చూస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటాయి. బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. విటమిన్ ఇ వల్ల కళ్లలోని కణాలు సురక్షితంగా ఉంటాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల ఆరోగ్యానికి కోడిగుడ్లు, పప్పు దినుసులు, శనగలు వంటి ఆహారాలను కూడా తినవచ్చు. వీటిల్లో ఉండే ప్రోటీన్లు కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను రోజూ తీసుకుంటూ ఉంటే కళ్లకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు.



# ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రం, ఆరోగ్యం

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

### కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..


కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

### ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

### బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది.



# మీ జుట్టు వేగంగా.. బలంగా పెరగాలంటే...

**శరీరానికి పూర్తి ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.**

**జుట్టు పెరుగుదలకు సూపర్ ఫుడ్స్:** జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.

1. **గుడ్డు** – గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
2. **పాలకూర** – పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
3. **బెర్రీలు** – స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీరాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి.
4. **చేపలు** – సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు.
5. **వాల్‌నట్స్** – వాల్‌నట్స్ ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.
6. **క్యారెట్లు** – క్యారెట్లలో బీటాకెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది.
7. **విత్తనాలు** – గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి.
8. **బీన్స్** – బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు.
9. **చిలగడదుంప** – చిలగడదుంపలో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.


*(NOTE: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)*





## తమన్నా అందం రహస్యం ఇదే!

బాలీవుడ్, టాలీవుడ్‌లో తనదైన స్టైల్ స్టేట్‌మెంట్‌తో ఎప్పుడూ వార్తల్లో నిలిచే నటి తమన్నా భాటియా. రెడ్ కార్పెట్ వేడుకలైనా లేదా సాధారణ విమానాశ్రయ ప్రయాణాలైనా, ఆమె ఎంతో హుందాతనంగా, ఆకర్షణీయంగా ఎలా కనిపిస్తారని చాలామంది ఆశ్చర్యపోతుంటారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా తన ఫ్యాషన్ రహస్యాన్ని వెల్లడించారు తమన్నా. ఒక చిన్న మార్పుతో సాధారణ లుక్‌ను కూడా ఎలా అద్భుతంగా మార్చుకోవచ్చో ఆమె వివరించారు. “టర్కోయిస్ అనేది శతాబ్దాలుగా ఆభరణాల ప్రేమికులను ఆకర్షిస్తున్న రంగు. వివిధ కాలాలు, సంస్కృతులలో ఈ రంగుకు ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. ఇది శక్తివంతంగా, ఆశాజనకంగా, చూడగానే గుర్తించదగినదిగా ఉంటుంది,” అని తమన్నా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు.



## అన్న లవ్‌లో ఉన్నట్లు ఎవరికీ తెలియదు.. వరుణ్ తేజ్ సీక్రెట్‌ను బయటపెట్టిన నిహారిక

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిల ప్రేమ వ్యవహారంపై ఆయన సోదరి, నటి నిహారిక కొణిదెల ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం ‘రాకాస’ ప్రమోషన్స్ లో భాగంగా మాట్లాడిన ఆమె, తన అన్నయ్య తన ప్రేమను ఎంత రహస్యంగా కాపాడుకున్నారో వివరిస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ‘మా అన్నయ్య ప్రేమ విషయం నాకు మొదటి నుంచీ అస్సలు తెలియదు. వారిద్దరూ దాదాపు నాలుగేళ్ల పాటు ప్రేమలో ఉన్నా, ఆ విషయాన్ని కనీసం నా దగ్గర కూడా పొక్కనివ్వలేదు. వరుణ్ అన్నయ్య పుట్టినరోజు వేడుకలకు లావణ్య రావడం చూసినప్పుడు నాకు మొదటిసారి అనుమానం కలిగింది. సాధారణంగా అన్నయ్యకు హీరోయిన్లలో స్నేహితులు చాలా తక్కువ. అలాంటిది తను మా ప్రైవేట్ బర్త్‌డే పార్టీకి ప్రత్యక్షమవ్వడంతో.. వీరి మధ్య ఏదో సీరియస్ మేటర్ ఉందని నాకు అప్పుడే అర్థమైంది’ అని నిహారిక చెప్పుకొచ్చారు. ఇక వరుణ్ తేజ్ తన వ్యక్తిగత విషయాలను ఇంత గోప్యంగా ఉంచడంపై నిహారిక ప్రశంసలు కురిపిస్తూ.. మా అన్నయ్య నిజంగా గ్రేట్! అంత కాలం ఎవరికీ తెలియకుండా, మీడియా కంట పడకుండా అంత సీక్రెట్‌గా ఉంచడం అనేది చాలా పెద్ద విషయం అంటూ కొనియాడింది.

## వారణాసిలో అదే హైలైట్



మహేశ్‌బాబుతో రూపొందిస్తున్న ‘వారణాసి’ చిత్రం ద్వారా దర్శకుడు రాజమౌళి సాంకేతికంగా భారతీయ సినిమాకు సరికొత్త ప్రమాణాలను నిర్దేశించబోతున్నారని ఫిల్మ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. సినిమా తాలూకు అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకునే విషయంలో రాజమౌళి ఎప్పుడూ ముందుంటారు. తాజా చిత్రం ‘వారణాసి’ ద్వారా ఆయన అడ్వాన్స్‌డ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని పరిచయం చేస్తున్నారట. 360 డిగ్రీ ప్రీ విజువలైజేషన్, రియల్ టైమ్ వర్చువల్ ప్రొడక్షన్ మరియు డిజిటల్ పర్‌ఫార్మెన్స్ వంటి అంశాల మేళవింపుతో ‘వారణాసి’ విజువల్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని చెబుతున్నారు. అడ్వాన్స్‌డ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఉపయోగించి డిజైన్ చేసిన 25 నిమిషాల నిడివిగల యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందట. డిజిటల్ ఎఫెక్ట్స్, రియల్ యాక్షన్ కలబోతగా సృష్టించిన ఈ యాక్షన్ విజువల్స్ ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తాయని చెబుతున్నారు. భారతీయ పురాణాలు, టైమ్ ట్రావెల్ కలబోసిన సాహస గాథగా అత్యంత భారీ వ్యయంతో ‘వారణాసి’ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రియాంకచోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

## ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టిన శ్రీముఖి.. హైదరాబాద్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభం



టాలీవుడ్ ప్రముఖ యాంకర్, నటి శ్రీముఖి ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న క్యాపిటల్ పార్క్‌లో తన స్నేహితులు శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి ‘ఫుర్సత్’అనే రెస్టారెంట్‌ను ప్రారంభించింది.

ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ.. తనకు భోజనం అంటే చాలా ఇష్టమని, ముఖ్యంగా బిర్యానీ, చికెన్ కర్రీలతో పాటు వెజిటేరియన్ వంటకాలను కూడా ఆస్వాదిస్తానని తెలిపారు.

ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ప్రశాంతంగా గడిపేలా, ఒక మంచి అనుభూతిని అందించేలా ఫుర్సత్‌ను తీర్చిదిద్దినట్లు ఆమె వివరించారు.

ఈ రెస్టారెంట్‌లో సుమారు 300 మంది కూర్చునే సదుపాయంతో పాటు ప్రత్యేకమైన బ్యాంక్వెట్ హాల్స్ కూడా ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

నల్లి గోష్ట్ బిర్యానీ వంటి ప్రత్యేక వంటకాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని, సరసమైన ధరలకే నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని శ్రీముఖి పేర్కొన్నారు. భాగస్వాములు శ్రావణ్, ఆనంద్, రవి మాట్లాడుతూ.. రుచి, సేవలలో ఎక్కడా రాజీ పడకుండా సంప్రదాయ, ఆధునిక వంటకాల కలయికతో మెనూని రూపొందించామని చెప్పారు.

కార్పొరేట్ సమావేశాలకు, కుటుంబ వేడుకలకు ఫుర్సత్ ఒక ఉత్తమ గమ్యస్థానంగా మారుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

వినూత్నమైన డైనింగ్ కాన్సెప్ట్‌తో ప్రారంభమైన ఈ రెస్టారెంట్, శ్రీముఖి భాగస్వామ్యంతో హైదరాబాద్ ఆహార ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## ట్రోలింగ్ గురించి స్పందించిన ఉస్తాద్ భగత్‌సింగ్ నాయిక

మాట్లాడుతున్నది హీరోయిన్లయితే.. వారు ఏం చెప్పినా వినడానికి ఆనందంగానే ఉంటుంది. అంత అందమైన మాటలు చెప్పే నాయికలు కొన్నిసార్లు ఇబ్బంది పడ్డ విషయాలను పంచుకుంటుంటే మాత్రం మనసు చివుక్కుమంటుంది. రీసెంట్‌గా రిలీజ్ అయిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలోనాయికలు ఓ విషయం మీద ఏకాభిప్రాయంతో ఉన్నారు. ఇంతకీ ఏ విషయం? ఈ ముద్దుగుమ్మల మాటేంటి? ఎప్పుడూ చలాకీగా నవ్వుతూ నవ్విస్తూ ఉండే శ్రీలీల ‘ఈ ఇండస్ట్రీ నాకు వద్దు... నా వల్ల అవుతుందా అమ్మా?’ అని బాధపడ్డ రోజులు ఉన్నాయంటే ఎవరైనా అంగీకరించగలుగుతారా? ఆ విషయం అక్షరాలా నిజం అని అంటున్నారు శ్రీలీల. ట్రోలింగ్ వల్ల ఇండస్ట్రీలో చాలా సమస్యలు ఎదుర్కొన్నానని చెబుతున్నారు మిస్ లీల. బాధపడి ఏడిస్తే, తల్లి ఓదార్చేవారన్నారు. సున్నితంగా ఉంటే సోషల్ మీడియా వల్ల నెగటివిటీ పెరిగిపోతుందని, ధైర్యంగా ఎదుర్కోగలగాలని చెప్పారు. సేమ్ ఈ ఇష్యూ గురించే మాట్లాడారు రాశీఖన్నా. నిజానిజాలు తెలుసుకోకుండా, ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు ప్రచారం చేస్తుంటే.. ఇన్నాళ్ల క్రెడిబిలిటీ కుప్పకూలిపోతుందనే భయం వణికించేదని గుర్తుచేసుకున్నారు రాశీఖన్నా. క్లిక్ బైట్‌ల కోసమే అలా రాస్తున్నవారిని తలచుకుంటుంటే ఇప్పుడు పిటీ కలుగుతోందన్నారు ఈ లేడీ. ఉస్తాద్ భగత్‌సింగ్‌లో కలిసి నటించిన వీరిద్దరు, భవిష్యత్తులోనూ కలిసి సినిమాలు చేసే అవకాశాలు వస్తే వదులుకోబోమని అంటున్నారు.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**